మీ డాక్టర్ కల మా NEET
ఆన్ లైన్ కోచింగ్ తో ...
Scholoria
The New Era of Learning

# BNS
## BHARAT NEWS SPECTRUM
## ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్




సంపుటి - 01 సంచిక -72 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 20-03-2026 శుక్రవారం పేజీలు : 6

# ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్..

**కుట్రలను తిప్పికొడతాం**
**: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
**విజయవాడలో ఘనంగా రాష్ట్ర స్థాయి ఉగాది వేడుకలు ၊ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్రానికి శుభ సూచికలు ၊ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు..**

అమరావతి/విజయవాడ: తెలుగు నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ నామ సంవత్సరం' సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని, రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే ప్రతిపక్షాల కుట్రలను ఏమరుపాటు లేకుండా ఎదుర్కొంటామని హెచ్చరించారు.కుట్రలపై ఉక్కుపాదం..

ప్రభుత్వ పనులను, రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేందుకు కొన్ని శక్తులు నిరంతరం ప్రయత్నిస్తున్నాయని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "మనం చేసే ప్రతి మంచి పనిలోనూ అడ్డంకులు సృష్టించడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారింది. కానీ, ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు ఏ శక్తీ మనల్ని ఆపలేదు. కుట్రదారుల పట్ల అప్రమత్తంగా ఉంటూనే, అభివృద్ధి ఫలాలను సామాన్యుడికి అందించడమే మా లక్ష్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అరాచక శక్తులకు, రౌడీయిజానికి ఈ రాష్ట్రంలో చోటు లేదని ఆయన తేల్చి చెప్పారు.

పంచాంగ శ్రవణం -- శుభ ఫలితాలు:

వేడుకల్లో భాగంగా ప్రముఖ వేద పండితులు పంచాంగ శ్రవణం చేశారు. పరాభవ నామ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, వ్యవసాయ రంగం కళకళలాడుతుందని పండితులు ఆశీర్వచనం పలికారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని, పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ సరికొత్త పుంతలు తొక్కుతుందని పంచాంగం పేర్కొంది.


2 లో

# గల్ఫ్ చిచ్చు: మండుతున్న చమురు నిధులు..

**భారత్‌కు 'ఎనర్జీ' సెగ!**

అమరావతి/న్యూఢిల్లీ, మార్చి 19 (బిఎన్ఎస్): మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత దట్టమయ్యాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న పోరు గురువారం నాటికి గల్ఫ్ దేశాల ఇంధన మౌలిక సదుపాయాలపై దాడుల స్థాయికి చేరింది.


2 లో

# ప్రజలందరికీ శుభం జరగాలి

**: వైఎస్ జగన్**
**తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగన్ దంపతులు ၊ భక్తిశ్రద్ధలతో పంచాంగ శ్రవణం ၊ నూతన సంవత్సరంలో కార్యకర్తల్లో నూతనోత్సాహం**


2 లో

అమరావతి/తాడేపల్లి, మార్చి 19 (బిఎన్ఎస్): తెలుగు నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సతీమణి వైఎస్ భారతి రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

## అభివృద్ధి-సంక్షేమ పథకాలతో
# ఉగాది దమాఖా

- ఉగాది ముందు... తర్వాత వివిధ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలతో దుమ్ము రేపుతోన్న మార్చి మాసం
- ఎన్నో వర్గాలకు ఊరటనిచ్చి... మరెన్నో వర్గాల భవిష్యత్తుకు బాటలేస్తోన్న మార్చి నెల
- ఆంధ్రప్రదేశ్ ప్రగతి ఉత్సవ వేదికగా మార్చి నెల



2 లో

## అకాల వర్షాలపై
# అప్రమత్తంగా ఉండాలి


2 లో

- **రైతులకు పూర్తి సహాయం అందిస్తాం**
**: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

శ్రీకాకుళం (బిఎన్ఎస్ ), మార్చి 19: రాష్ట్రంలో అకాల వర్షాలు కురవనున్న నేపథ్యంలో రైతులు ,అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.


# రైతే రాజు.. వ్యవసాయమే పండుగ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**రవీంద్ర భారతిలో ఘనంగా రాష్ట్ర స్థాయి ఉగాది వేడుకలు ၊ మార్చి 22న 'రైతు భరోసా' నిధుల విడుదల ၊ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణ సుభిక్షం**
**: పంచాంగ శ్రవణం**


2 లో

హైదరాబాద్, మార్చి 19 (బిఎన్ఎస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది ఉత్సవాలు గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త తెలుగు సంవత్సరాన్ని రాష్ట్ర ప్రభుత్వం లి'రైతు సంక్షేమ సంవత్సరం'లిగా అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతును నిజమైన రాజుగా చేయడమే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన ఉద్ఘాటించారు.

# పేదల పెన్నిధి 'సీఎంఆర్ఎఫ్'..


2 లో

- **ఉగాది వేళ చంద్రబాబు అభయహస్తం!**
**మొదటి రోజే రూ. 55.63 కోట్ల విడుదలకు సీఎం సంతకం ၊ 6,787 కుటుంబాల్లో కొత్త వెలుగులు ၊ కుట్రలను ఛేదించి సంక్షేమమే శ్వాసగా ముందుకెళ్తాం: చంద్రబాబు**

అమరావతి, మార్చి 19 (బిఎన్ఎస్): తెలుగు ప్రజల నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ' నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు తీపి కబురు అందించారు. రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య మరియు ఆర్థిక సహాయం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి కి సంబంధించిన కీలక ఫైల్‌పై ఆయన సంతకం చేశారు. పండుగ పూట కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే నిజమైన ఉగాది అని చాటిచెప్పారు.

# ఉగాది వర్షం...
## ప్రకృతి సంకేతమా.? కాలమాన హెచ్చరికనా.?


4 లో

(స్నేహ నాయుడు, బిఎన్ఎస్ ప్రతినిధి)

కోనసీమ జిల్లా : తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ ఉగాది. కొత్త సంవత్సరానికి ఆరంభ ఘడియగా భావించే ఈ రోజు సాధారణంగా ప్రకాశవంతమైన ఎండ, మామిడితోటల పరిమళం, పచ్చని ఆకులతో కళకళలాడుతూ ఉంటుంది. అయితే ఈసారి ఉగాది రోజునే తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షం సహజంగానే చర్చనీయాంశమైంది.

"ఇది ఎన్నడూ చూడనిది"

అన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతున్నా, ఈ ఘటన వెనుక ఉన్న ప్రకృతి సంకేతాలను శాస్త్రీయంగా, సామాజికంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

వాతావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం, మార్చి--ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో వాతావరణంలో అస్థిరత ఏర్పడుతుంది. పశ్చిమ గాలుల ప్రభావం, స్థానిక ఉష్ణోగ్రత వ్యత్యాసాలు కలిసివచ్చినప్పుడు అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయి.

# అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

రాబోయే 3-4 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఇంచార్జ్ కమిషనర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులతో స్వగ్రామం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం/ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని, ముఖ్యంగా రాయలసీమ, కోస్తాంధ్ర , ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీవ్ర ప్రభావం ఉండే అవకాశముందని మంత్రి తెలిపారు. అరటి, మామిడి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను త్వరితగతిన గుర్తించి, నష్టాన్ని నమోదు చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.

రైతులకు సూచనలు

పండిన పంటలను సాధ్యమైనంత త్వరగా సేకరించి భద్రపరచాలి

వడగళ్ల వాన, ఈదురుగాలుల సమయంలో పొలాల్లో ఉండకూడదు

వ్యవసాయ యంత్రాలు, పరికరాలను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలి

పండ్ల తోటలకు రక్షణ చర్యలు తీసుకోవాలి

పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద నిలబడకూడదు, సురక్షిత ప్రదేశాల్లో ఆశ్రయం పొందాలి

ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అకాల వర్షాలతో కొంతమేర ఉష్ణోగ్రతలు తగ్గి ప్రజలకు ఉపశమనం లభించినప్పటికీ, పంటలు, ఆస్తులకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ప్రజలందరికీ శుభం జరగాలి

మొదటి పేజీ తరువాయి

సాంప్రదాయబద్ధంగా పంచెకట్టు, భుజాన కండువాతో విచ్చేసిన జగన్ దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.

శాస్త్రోక్తంగా పూజలు - వేద ఆశీర్వచనం

కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా వేదిక వద్ద జగన్ దంపతులు గణపతి పూజతో వేడుకలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా వానలు కురిసి పంటలు బాగా పండాలని వారు దైవాన్ని ప్రార్థించారు. అనంతరం వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య జగన్ దంపతులకు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆకట్టుకున్న పంచాంగ శ్రవణం

ఈ సందర్భంగా ప్రముఖ సిద్ధాంతి పిడపర్తి భాస్కర సుబ్రమణ్యశాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు. పరాభవ నామ సంవత్సరంలో గ్రహగతులు, ఆదాయ-వ్యయాలు మరియు రాష్ట్ర భవిష్యత్తుపై ఆయన విశ్లేషణ చేశారు.

పార్టీకి శుభసూచికలు: ఈ ఏడాది వైఎస్సార్సీపీకి సానుకూల ఫలితాలు ఉంటాయని, పార్టీ బలోపేతానికి మంచి పునాది పడుతుందని పంచాంగ కర్త పేర్కొన్నారు.

రాజకీయ సవాళ్లు: గ్రహ సంచారం దృష్ట్యా రాజకీయంగా కొన్ని సవాళ్లు ఎదురైనా, పట్టుదలతో ముందుకు సాగితే విజయం వరిస్తుందని సూచించారు.

రాష్ట్ర క్షేమం: సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పంచాంగంలో వెల్లడించారు.

కార్యకర్తలకు జగన్ ఉగాది సందేశం

వేడుకల అనంతరం వైఎస్ జగన్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. "రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. ఆరు రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, ప్రజల జీవితాల్లో కూడా కష్టసుఖాలను సమానంగా స్వీకరించే ధైర్యం కలగాలి. ఈ ఏడాది ప్రతి ఇంటికీ శుభం జరగాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు అధైర్యపడకుండా, ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు పార్టీ ముఖ్య నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం అంతా మామిడి తోరణాలు, పూల అలంకరణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్.. కుట్రలను తిప్పికొడతాం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి సందేశంలోని ముఖ్యాంశాలు:

ప్రజలే ప్రథమం: ఎన్డీయే ప్రభుత్వ నినాదం 'పీపుల్ ఫస్ట్' అని, సంక్షేమం - అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

సాంకేతిక విప్లవం: 'వాట్సాప్ గవర్నెన్స్' ద్వారా పాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చామని, టెక్నాలజీతో సామాన్యుడి జీవితాల్లో మార్పు రావాలని ఆకాంక్షించారు.

పేదరిక నిర్మూలన: రాష్ట్రంలో 'జీరో పావర్టీ' (శూన్య పేదరికం) లక్ష్యంగా పి-4 (Public-Private-People-Partnership) విధానాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించారు.

యువతకు ఉపాధి: మెగా డీఎస్సీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ వంటి చర్యల ద్వారా నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు.

పురస్కారాల ప్రదానం:

వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా 'ఉగాది పురస్కారాలు' ప్రదానం చేశారు. కళలు, సాహిత్యం, సమాజ సేవలో రాణించిన వారిని ప్రభుత్వం సత్కరించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి-సంక్షేమ పథకాలతో ఉగాది దమాఖా

అమరావతి ,మార్చి 19(బిఎన్ఎస్ ): 2026 మార్చి నెల దుమ్ము రేపుతోంది. సహజంగా దసరా దమాఖా.. సంక్రాంతి దమాఖాలు ఉంటాయి... కానీ ఈసారి ఏపీ ప్రభుత్వం ఉగాది దమాఖా అన్నట్టుగా పెద్ద ఎత్తున సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఈ నెలలో జరిగిన ప్రతి కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్తుకు ఒక గట్టి పునాదిగా మారుతోంది. ముఖ్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డ్వాక్రా మహిళల కోసం తీసుకున్న నిర్ణయాలు, యువత కోసం విడుదల చేయబోతున్న జాబ్ క్యాలెండర్, ప్రపంచ స్థాయి పరిశ్రమలకు శంకుస్థాపనలు. అలాగే వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడం ద్వార వివిధ వర్గాల్లో సంతోషాన్ని నింపేలా మార్చి నెలలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.

మహిళా సాధికారత - 'స్వయం' బ్రాండ్ విప్లవం

ఈ నెలలో అత్యంత కీలకమైన ఘట్టం మహిళల ఆర్థిక పురోభివృద్ధి. మహిళా దినోత్సవం కానుకగా బ్యాంక్ లింకేజీ ద్వారా రూ. 10 వేల కోట్ల మేర భారీ ఎత్తున రుణాలను డ్వాక్రా మహిళలకు అందించింది. కేవలం ఆర్థిక సాయంతోనే ఆగిపోకుండా, ఏకంగా 5 లక్షల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే అద్భుతమైన సంకల్పాన్ని ప్రభుత్వం ప్రకటించింది. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, సరైన మార్కెటింగ్ కల్పించేందుకు 'స్వయం' (ఎాఔ్లాపీ) పేరుతో ప్రత్యేక బ్రాండ్‌ను, లోగోను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మహిళల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కనుంది.

అన్నదాత సుఖీభవ మరియు సామాజిక భద్రత

వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుంది. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులను విడుదల చేయడం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందించింది. 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా రూ. 2676 కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేశారు.

నెల్లూరు జిల్లాలో సముద్రయాన విప్లవం - సాగర్ డిఫెన్స్

పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె వేదికగా ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ఇక్కడ అటానమస్ మారిటైం షిప్ యార్డ్, సిస్టమ్స్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్ ను అభివృద్ధి చేసే బాధ్యతను ప్రముఖ సంస్థ 'సాగర్ డిఫెన్స్' చేపట్టింది. మొదటి దశలో రూ. 45 కోట్ల పెట్టుబడితో ప్రారంభం కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా వెయ్యి మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా జువ్వలదిన్నె ప్రాజెక్టు ఒక కీలక మలుపు కానుంది.

పోలవరం నిర్వాసితులకు ఊరట

పోలవరం నిర్వాసితుల సమస్యలకు పరిష్కారం చూపుతూ పునరావాస నిధులను విడుదల చేశారు. రూ. 226 కోట్లను నిర్వాసితుల కోసం ప్రభుత్వం విడుదల చేసింది. ఉగాది పండుగ ముందు రోజు నిధులను విడుదల చేసి.. నిర్వాసితుల్లో ప్రభుత్వం ఆనందాన్ని నింపింది.

దివ్యాంగుల ఆత్మ గౌరవాన్ని పెంచేలా దివ్యాంగ శక్తి

ఇక సామాజిక బాధ్యతగా దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని దివ్యాంగులకు కల్పించింది. వీరి వెంట సహాయకులకు కూడా 50 శాతం రాయితీతో పథకాన్ని వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా 12.76 లక్షల మందికి లబ్ది చేకూరింది.

ఈద్ ముబారక్...

రంజాన్ సందర్భంగా ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాల విడుదల చేశారు. మొత్తంగా రూ. 45 కోట్ల నిధులను 10 వేల మంది ఖాతాల్లో జమ చేశారు. మొత్తంగా ఆరు నెలలుగా ఉన్న పెండింగ్ గౌరవ వేతనాన్ని ప్రభుత్వం క్లియర్ చేసింది.

అమరావతిలో అమరజీవి

రాజధానిలోని శాఖమూరు పార్కులో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ కాంస్య విగ్రహం స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ను ఆవిష్కరించారు. రికార్డు స్థాయిలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి చేశారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధికి అమరజీవి విగ్రహం సాక్షిభూతంగా నిలవబోతోంది.

చిన్న కాంట్రాక్టర్లుకు పెద్ద ఊరట

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టినా గత ప్రభుత్వం చాలా బిల్లులను పెండింగులో పెట్టింది. దీంతో చాలా మంది చిన్న చితకా కాంట్రాక్టర్లు నానా ఇబ్బందులు పడ్డారు. ఇలా పెండింగ్ బిల్లులను నెమ్మదిగా విడుదల చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోంది ఏపీ ఆర్థిక శాఖ. ఈ క్రమంలో సుమారు 50 వేల మంది కాంట్రాక్టర్లకు ఊరటనిచ్చేలా సుమారు రూ. 2 వేల కోట్ల మేర పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

యువతకు ఉద్యోగాల పండుగ: జాబ్ క్యాలెండర్ విడుదల

రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతలో ఆనందం నింపేలా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. మొత్తంగా 10,060 పోస్టులను భర్తీ చేసేలా ఈ జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, ఆర్సెల్లార్ మిట్టల్ వంటి ప్రైవేట్ రంగ పెట్టుబడుల ద్వారా ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

ఒకే రోజు రూ. 55.63 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల

ఉగాది పర్వదినాన వైద్యసాయం ఆశిస్తూ సీఎంకు దరఖాస్తు చేసుకున్న 6,787 మంది పేదలకు లబ్ధి చేకూరుస్తూ రూ.55.63 కోట్ల మేర సీఎంఆర్ఎఫ్ నిధులను ఒకే రోజు విడుదల చేశారు. తెలుగు వారి కొత్త సంవత్సరం తొలి రోజున పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ... సీఎంఆర్ఎఫ్ ఫైల్ పై ముఖ్యమంత్రి సంతకం చేశారు.

ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ - పారిశ్రామిక గమ్యం

ఈ నెల 23వ తేదీ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో కీలకమైన రోజు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉక్కు తయారీ సంస్థలలో ఒకటైన ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన జరగనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి.

# గల్ఫ్ చిచ్చు: మండుతున్న చమురు నిధులు.. భారత్‌కు 'ఎనర్జీ' సెగ!

మొదటి పేజీ తరువాయి

. ఇజ్రాయెల్ తన గ్యాస్ క్షేత్రాలపై దాడి చేసిందన్న నెపంతో, ఇరాన్ గురువారం ఉదయం ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ హబ్ అయిన 'రాస్ లఫాన్' పారిశ్రామిక నగరంపై క్షిపణి దాడులకు తెగబడింది. ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా చమురు, గ్యాస్ సరఫరాకు తీవ్ర విఘాతం కలిగించేలా ఉంది.



ఖతార్‌పై దాడులు: గురువారం తెల్లవారుజామున ఇరాన్ ప్రయోగించిన 5 బాలిస్టిక్ క్షిపణులలో ఒకటి ఖతార్ గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను తాకింది. దీంతో ఖతార్ ఎనర్జీ సంస్థ తన ఎగుమతులపై 'ఫోర్స్ మెజ్యూర్' (అనివార్య కారణాల వల్ల సరఫరా నిలిపివేత) ప్రకటించింది.

యూఏఈ, సౌదీ అప్రమత్తం: యూఏఈ గగనతలంలోకి దూసుకొచ్చిన 7 క్షిపణులను, 15 డ్రోన్లను అక్కడి రక్షణ వ్యవస్థలు కూల్చివేసాయి. సౌదీ అరేబియాలోని 'యాన్బు' రిఫైనరీ సమీపంలో కూడా డ్రోన్ దాడి జరిగినట్లు సమాచారం.

ట్రంప్ హెచ్చరిక: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరాన్‌ను తీవ్రంగా హెచ్చరించారు. ఖతార్‌పై మరోసారి దాడి జరిగితే ఇరాన్‌లోని 'సౌత్ పార్స్' గ్యాస్ క్షేత్రాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.

హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు: ప్రపంచ చమురు సరఫరాలో 20% వాటా ఉన్న హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే నౌకలపై ఇరాన్ పన్నులు వేయాలని ప్రతిపాదించడం సముద్ర రవాణా రంగాన్ని వణికించింది.

భారత్‌కు పొంచి ఉన్న ఇబ్బందులు:

గల్ఫ్ యుద్ధం భారత్‌కు కేవలం భౌగోళిక రాజకీయ సమస్య మాత్రమే కాదు, ఇది నేరుగా సామాన్యుడి జేబుపై ప్రభావం చూపే ఆర్థిక సంక్షోభంలా మారుతోంది:

ఇంధన ధరల భయం: భారత్ తన ముడి చమురు అవసరాలలో 88% దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఖతార్ నుంచి వచ్చే ఎల్.ఎన్.జి సరఫరా నిలిచిపోతే దేశంలో విద్యుత్ ఉత్పత్తి, ఎరువుల తయారీ మరియు సిటీ గ్యాస్ సరఫరా ఖరీదైనవిగా మారతాయి.

రూపాయి పతనం - ద్రవ్యోల్బణం: అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరగడంతో గురువారం రూపాయి విలువ ఆల్-టైమ్ కనిష్టానికి పడిపోయింది. దీనివల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే ప్రమాదం ఉంది.


ఎగుమతులకు బ్రేక్: పశ్చిమ దేశాలకు వెళ్లే భారతీయ సరుకు రవాణా నౌకలు ఇప్పుడు గల్ఫ్ మీదుగా కాకుండా ఆఫ్రికా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల రవాణా ఖర్చులు 100% నుంచి 600% వరకు పెరిగాయి.

భీమా భారాలు: యుద్ధ ప్రాంతం గుండా వెళ్లే నౌకలకు భీమా ప్రీమియంలు విపరీతంగా పెరగడం ఎగుమతిదారులకు శాపంగా మారింది.

కేంద్ర ప్రభుత్వం రంగ ప్రవేశం:

పరిస్థితి తీవ్రతను గమనించిన భారత ప్రభుత్వం గురువారం మధ్యాహ్నం ఎగుమతిదారులను ఆదుకోవడానికి రూ. 497 కోట్లతో 'రిలీఫ్' పథకాన్ని ప్రకటించింది. ఎగుమతిదారులపై పడే అదనపు భీమా మరియు రవాణా భారాన్ని ప్రభుత్వం ఈ పథకం ద్వారా కొంతవరకు భరించనుంది. అలాగే, పెట్రోలియం మరియు విదేశీ వ్యవహారాల శాఖలతో కూడిన అంతర్-మంత్రిత్వ శాఖ బృందం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది.

# పేదల పెన్నిధి 'సీఎంఆర్ఎఫ్'..



అమరావతి, మార్చి 19 (బిఎన్ఎస్): తెలుగు ప్రజల నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ' నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు తీపి కబురు అందించారు. రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య మరియు ఆర్థిక సహాయం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి కి సంబంధించిన కీలక ఫైల్‌పై ఆయన సంతకం చేశారు. పండుగ పూట కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే నిజమైన ఉగాది అని చాటిచెప్పారు.

రూ. 55.63 కోట్లు విడుదల - 6,787 మందికి లబ్ధి

ఉగాది వేడుకల అనంతరం సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు సీఎం ఆమోదం తెలిపారు.

ఈ ఒక్క సంతకంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 6,787 మంది లబ్ధిదారులకు రూ. 55.63 కోట్ల ఆర్థిక సాయం అందనుంది.

ఇందులో అత్యధిక భాగం ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం (Reimbursement & LOC) కేటాయించడం విశేషం.

ప్రభుత్వం ఏర్పడిన గత 21 నెలల కాలంలో ఇప్పటివరకు సుమారు 1,36,240 మందికి మొత్తం రూ. 1,241 కోట్ల సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రతిపక్షాల కుట్రలకు భయపడబోం..

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతిపక్షాల తీరుపై నిప్పులు చెరిగారు. "రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, ఓర్వలేక ప్రతిపక్షాలు నిరంతరం కుట్రలు పన్నుతున్నాయి. కోర్టుల ద్వారా పనులను అడ్డుకోవడం, విష ప్రచారాలు చేయడం వారికి నిత్యకృత్యమైంది. అయితే, ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షాన నిలబడతాం. ఏమరుపాటు లేకుండా ప్రతి కుట్రను తిప్పికొడతాం" అని చంద్రబాబు హెచ్చరించారు.

"రాజకీయాల్లో రాక్షస ప్రవృత్తి తగదు. పేదవాడి కళ్లలో ఆనందం చూడటమే మా ప్రభుత్వ పరమార్థం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ప్రజల సంక్షేమం విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు."

-- నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

పేదరిక నిర్మూలనే లక్ష్యం:

రాష్ట్రంలో 2029 నాటికి 'శూన్య పేదరికం' (Zero Poverty) సాధించాలనే సంకల్పంతో ఉన్నామని సీఎం పునరుద్ఘాటించారు. సంక్షేమ పథకాలు కేవలం నగదు బదిలీకే పరిమితం కాకుండా, పేదలను ఆర్థికంగా ఎదిగేలా చేయాలన్నదే తన విజన్ అని చెప్పారు. ఉగాది పర్వదినం నుంచి రాష్ట్రంలో సువర్ణ యుగం ప్రారంభం కాబోతుందని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొని ముఖ్యమంత్రికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతే రాజు.. వ్యవసాయమే పండుగ

## : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 19 (బిఎన్ఎస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది ఉత్సవాలు గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త తెలుగు సంవత్సరాన్ని రాష్ట్ర ప్రభుత్వం లి'రైతు సంక్షేమ సంవత్సరం'లిగా అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతును నిజమైన రాజుగా చేయడమే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన ఉద్ఘాటించారు.

రైతులకు ఉగాది కానుక: మార్చి 22న నిధుల జమ

ముఖ్యమంత్రి తన సందేశంలో రైతులకు తీపి కబురు అందించారు. "రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలకు ఉగాది కానుకగా ఈ నెల 22వ తేదీన నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేస్తాం. ఇప్పటికే రూ. 18,000 కోట్లు రైతు భరోసా కోసం ఖర్చు చేశాం. రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచాం. దేశంలోనే రైతుపై అత్యల్ప అప్పుల భారం ఉన్న రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టాం" అని సీఎం సగర్వంగా ప్రకటించారు.

పంచాంగ శ్రవణం -- అభివృద్ధి పథంలో రాష్ట్రం

రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సిద్ధాంతి 'పరాభవ నామ సంవత్సర' పంచాంగ శ్రవణం చేశారు.

వర్షపాతం: ఈ ఏడాది రాష్ట్రంలో వర్షాలు పుష్కలంగా కురుస్తాయని, జలవనరులు కళకళలాడుతాయని పండితులు అంచనా వేశారు.

ఆర్థికం: తెలంగాణ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉంటుందని, ఐటీ మరియు పారిశ్రామిక రంగాల్లో కొత్త పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు.

పాలన: ముఖ్యమంత్రి జాతక రీత్యా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటారని, ప్రజల్లో ఆయనకు ఆదరణ పెరుగుతుందని పంచాంగ శ్రవణంలో వెల్లడించారు.

ధరణి స్థానంలో 'భూ భారతి'.. ఏమరుపాటు వద్దు

రైతులను ఇబ్బందులకు గురిచేసిన ధరణి పోర్టల్‌ను తొలగించి, పారదర్శకమైన 'భూ భారతి' వ్యవస్థను తీసుకువచ్చామని సీఎం గుర్తుచేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. "మనం ఎంత అభివృద్ధి చేస్తున్నా, అడ్డుకోవడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఏమరుపాటు లేకుండా ప్రతి అడ్డంకిని అధిగమించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన కళాకారుల ప్రదర్శనలు సభికులను అలరించాయి. ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను తెలుపుతూ సాగిన నృత్య రూపకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు, మేధావులు పాల్గొన్నారు.

# కొల్లూరు భూముల అంశంలో కొత్త దిశ

## మెసారా ఇన్‌ఫ్రాపై నమ్మకంతో ఐక్యంగా ముందుకు సాగుతున్న ప్లాట్ యజమానులు

MESARA
Infra Developers Limited

కొల్లూరు భూముల వివాదం ప్రస్తుతం కీలక మలుపు తిరుగుతోంది. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సమస్యలో ఇప్పుడు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ప్లాట్ యజమానులు విడివిడిగా కాకుండా ఒకే వేదికపైకి చేరి, సమిష్టిగా తమ హక్కుల సాధన కోసం ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా మెసారా ఇన్‌ఫ్రా గ్రూప్‌పై పూర్తి నమ్మకంతో, ఆ సంస్థతో కలిసి నడవాలని తీసుకున్న నిర్ణయం ఈ ఉద్యమానికి కొత్త దిశను నిర్దేశిస్తోంది.

ఇటీవల జరిగిన సమావేశాల్లో పెద్ద సంఖ్యలో ప్లాట్ యజమానులు పాల్గొని ఒక కీలక సందేశాన్ని ఇచ్చారు -- కొల్లూరు సమస్య పరిష్కారం కోసం ఇకపై ఒక్కటే మార్గం, అది ఐక్యత మరియు సరైన నాయకత్వం. ఆ నాయకత్వాన్ని మెసారా ఇన్‌ఫ్రా ద్వారా పొందుతున్నామని వారు స్పష్టం చేస్తున్నారు.

చట్టబద్ధ హక్కులపై నమ్మకం -- ప్లాట్ యజమానుల స్పష్టత

కొల్లూరు ప్రాంతంలోని భూములు 1984లో చట్టబద్ధంగా ప్లాట్లుగా విభజించబడ్డాయి. ఆ తరువాత జరిగిన కొనుగోలు, విక్రయాలన్నీ రిజిస్ట్రేషన్ ప్రక్రియల ద్వారా జరిగాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ప్లాట్లను కలిగి ఉన్న యజమానులకే పూర్తి హక్కులు ఉన్నాయని వారు నొక్కి చెబుతున్నారు.

ప్లాట్ యజమానుల వాదన ప్రకారం, చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ఆస్తులపై తమ హక్కులను ఎవరూ ప్రశ్నించలేరని స్పష్టం చేస్తున్నారు. గతంలో ఎదురైన అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఇప్పుడు చట్టపరమైన బలం తమ వైపే ఉందన్న నమ్మకం వారిలో పెరిగింది.

మారిన పరిస్థితులు -- ఐక్యత అవసరం

2002లో అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదన తరువాత కొల్లూరు ప్రాంతం రియల్ ఎస్టేట్ దృష్టిలో కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో చోటుచేసుకున్న పరిణామాలు వివాదాలకు దారి తీశాయి.

ఈ పరిస్థితుల్లో విడివిడిగా పోరాడటం వల్ల ఆశించిన ఫలితాలు రాలేదని గ్రహించిన ప్లాట్ యజమానులు, ఇప్పుడు సమిష్టిగా ముందుకు రావాలని నిర్ణయించుకున్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించాలంటే ఒకే వేదికపై నిలవాల్సిందేనని వారు భావిస్తున్నారు.

మెసారా ఇన్‌ఫ్రాపై విశ్వాసం -- నిర్ణయాత్మక అడుగు

ఈ నేపథ్యంలో ప్లాట్ యజమానులు తీసుకున్న ముఖ్య నిర్ణయం -- మెసారా ఇన్‌ఫ్రా గ్రూప్‌తో కలిసి ముందుకు సాగడం.

సంస్థ అధినేత మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి నాయకత్వంపై ప్లాట్ యజమానులు గట్టి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. చట్టబద్ధమైన మార్గాల్లో సమస్యను పరిష్కరించే సామర్థ్యం ఆయనకు ఉందని వారు నమ్ముతున్నారు.

మెసారా ఇన్‌ఫ్రా తమకు అండగా నిలుస్తున్నందున, ఇకపై తమ పోరాటం మరింత బలంగా ముందుకు సాగుతుందని ప్లాట్ యజమానులు చెబుతున్నారు. గతంలో ఎదురైన అనిశ్చితి ఇప్పుడు నమ్మకంగా మారిందని వారు అభిప్రాయపడుతున్నారు.

"కలిసి నడిస్తేనే విజయం" -- యజమానుల దృఢ నిశ్చయం

ప్లాట్ యజమానుల మాటల్లో స్పష్టత కనిపిస్తోంది -- ఇకపై వ్యక్తిగత పోరాటం కాదు, సమిష్టి పోరాటమే.

మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి పనిచేస్తూ, చట్టపరమైన మార్గాల్లో తమ హక్కులను సాధించుకోవాలని వారు సంకల్పించారు. ప్రభుత్వంతో, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని నిర్ణయించారు.

ఈ ఐక్యతే తమకు విజయాన్ని తీసుకువస్తుందని వారు నమ్ముతున్నారు.

విజయపథం వైపు సాగుతున్న కొల్లూరు ఉద్యమం

ప్రస్తుతం కొల్లూరు ప్లాట్ యజమానుల ఉద్యమం ఒక కొత్త దశలోకి ప్రవేశించింది.

చట్టబద్ధ హక్కులపై స్పష్టత

ఐక్యతతో కూడిన సమిష్టి శక్తి

మెసారా ఇన్‌ఫ్రా నాయకత్వంపై విశ్వాసం

ఈ మూడు అంశాలు కలిసి ఉద్యమాన్ని విజయపథం వైపు తీసుకెళ్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

మొత్తం మీద, కొల్లూరు భూముల అంశంలో ప్లాట్ యజమానులు ఇప్పుడు ఒకే మాట చెబుతున్నారు -- మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి ముందుకు సాగితేనే న్యాయం సాధ్యమవుతుంది. ఈ నమ్మకంతో వారు ధైర్యంగా తమ హక్కుల సాధన కోసం అడుగులు వేస్తున్నారు.

## లివర్ వ్యాధి తో బాధపడుతున్న వ్యక్తికి గణేష్ సేవ మిత్రమండలి ఆర్థిక సహాయం



నెల్లూరు జిల్లా నెల్లూరు(బిఎన్ఎస్):- నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ కు చెందిన వంగపాటి శ్రీకాంత్ ఆర్థిక పరిస్థితి బాగోలేక లివర్ సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న శ్రీ గణేష్ సేవా మిత్ర మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం 60 వేల 26 రూపాయలు నగదును శ్రీకాంత్ కు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ గాలి శ్రీధర్ మాట్లాడుతూ శ్రీకాంత్ గారు లివర్ సంబంధించి వ్యాధితో తీవ్ర అనారోగ్యానికి గురై బాధపడుతున్నారని కావున దయగల దాతలు స్పందించి వారి ఆపరేషన్ నిమిత్తం అందరూ సహకరించాలని 9966410451 కు ఫోన్ పే ద్వారా కానీ గూగుల్ పే ద్వారా గాని సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోవూరు ప్రసాద్ , అల్లిపురం ప్రవీణ్, సాయి,కోటి సందీప్ రెడ్డి, సాయి,శ్రీధర్,వేణు మిగతా సభ్యులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి-రాపూరు ఎస్సై వెంకట రాజేష్



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్):- నెల్లూరు జిల్లారాపూరు మండలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.అందులో భాగంగా రాపూరు యస్.ఐ. వెంకట రాజేష్ ఆధ్వర్యంలో పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా పట్టుబడితే వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని తెలిపారు.
వాహనదారులు హెల్మెట్ తీసుకువచ్చిన తర్వాతే వాహనాన్ని అప్పగిస్తామని స్పష్టం చేశారు. జరిమానాలు వేయడం కంటే ప్రాణరక్షణే ముఖ్యమని భావించి, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ప్రజలు రాత్రుల్లో ఇళ్లకు తాళాలు వేసి డాబాల పైన, బయట నిద్రించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలు సెలవుల్లో ఈత కోసం బావులు, చెరువులు, కాలువలకు వెళు ంటారని, అటువంటి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలను బయటకు పంపకుండా పర్యవేక్షించాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం వీధిన పడుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపి తమ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.

## ఇంద్రకీలాద్రిపై ఉగాది ఉత్సవం.

### మరువం మల్లెపూలతో పూలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన వైదిక కమిటీ.



విజయవాడ, మార్చి 19(బిఎన్ఎస్): శ్రీ పరభావన సంవత్సరం ఉగాది పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవర్లకు స్నాపనాభిషేక మంత్రం అలంకరణ నిర్వహించి భక్తులు దర్శించుకునేందుకు ఏర్పాటు చేశారు. స తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణమంతా మామిడి తోరణాలు, అపురూపమైన పుష్ప అలంకరణలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. అమ్మవారి ఉత్సవ మూర్తులకు ఉగాది రోజున మరువం మల్లెపూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన గ్రామోత్సవం లో ఆలయ చైర్మన్ బోర్రా రాధాకృష్ణ ఈవో శీనా నాయక్ పాల్గొన్నారు .
ఆలయ ధర్మపథ కళా వేదికపై ప్రముఖ పండితులతో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. నేటి నుండి ప్రారంభమైన వసంత నవరాత్రి వేడుకలు వేడుకలు మార్చి 28 వరకు కొనసాగుతాయి. మార్చి 27న శ్రీరామనవమిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు.

## నరసింహస్వామికి విశేష పూజలు



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్):-ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రాపూరు మండలంలోని పెంచలకొన క్షేత్రంలో వెలసియున్న శ్రీపెనుశీల లక్ష్మీనరసింహస్వామి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నందు తెలుగు సంవత్సరాది మరియు ఉగాది పండుగ సందర్భంగా దేవస్థానం అస్టెంట్ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం అభిషేకం, పులంగిసేవ, బంగారు గరుడుసేవ అనంతరం ఉత్సవమూర్తులకు కల్యాణం నిర్వహించారు.

## చిన్ననాగారంలో ఉగాది పంచాంగ శ్రవణం



ఇనుగుర్తి, 19 మార్చి (బిఎన్ఎస్): శ్రీ పరాభనామ నూతన తెలుగు సంవత్సర ప్రారంభమైన ఉగాది పర్వదినాన ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామం లోని ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య ఆధ్వర్యంలో శాడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి పంపిణీ చేసిన అనంతరం పంచాంగ శ్రవణం చేసి వివిధ రాశుల యొక్క ఫలితాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తుమ్మనపల్లి సతీష్,వార్డు మెంబర్లు బైరు వెంకటేశ్వర్లు, నీదిగంటి చంద్రమౌళి, ముత్యాల సోమక్క వెంకన్న, గ్రామస్తులు బైరు అశోక్ గౌడ్, బైరు శ్రీనివాస్ గౌడ్, గుర్రం వెంకన్న, చెడుపాక వెంకన్న, నాయిని కొమరయ్య,బైరు యాదగిరి,మాదటి రామూర్తి,పంజాల వాసుదేవ్, కురిమల యాకన్న, చుక్క రమేష్,చెడుపాక శేఖర్,అజయ్, కొమురయ్య, సంపత్,సందీప్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు



రాజమండ్రి, (బిఎన్ఎస్ )మార్చి 19: ది రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సరము ఉగాది పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జట్ల లేబర్ యూనియన్ నాయకత్వానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు ఉగాది శు భాకాంక్షలు తెలియజేసారు

ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు మాట్లాడుతూ ఈ షడ్రుచుల పండుగ ప్రతి ఒక్కరికి ఆశలను ఆనందాలను పంచాలని జట్ల సంఘం మనస్ఫూర్తిగా కోరుకుంటుందని రాంబాబు అన్నారు కార్మికులకు నిజమైన ఉగాది పండుగ మోదీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ఎత్తివేసినప్పుడే దక్కుతుందని వారు పేర్కొన్నారు
ఈ పండుగలో జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, సీపీఐ ఏఐటీయూసీ కార్మిక నేత నల్ల రామారావు, అధికారబడి పి దేముడు బాబు, అప్పల్ నాయుడు, రెడ్డి వెంకటరావు, దుర్గాప్రసాద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉగాది వర్షం... ప్రకృతి సంకేతమా.?

# కాలమాన హెచ్చరికనా.?



(స్నేహ నాయుడు, బిఎన్ఎస్ ప్రతినిధి)

కోనసీమ జిల్లా : తెలుగు ప్రజల ఆత్మీయ పండుగ ఉగాది. కొత్త సంవత్సరానికి ఆరంభ ఘడియగా భావించే ఈ రోజు సాధారణంగా ప్రకాశవంతమైన ఎండ, మామిడితోటల పరిమళం, పచ్చని ఆకులతో కళకళలాడుతూ ఉంటుంది. అయితే ఈసారి ఉగాది రోజునే తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షం సహజంగానే చర్చనీయాంశమైంది.

"ఇది ఎన్నడూ చూడనిది"

అన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతున్నా, ఈ ఘటన వెనుక ఉన్న ప్రకృతి సంకేతాలను శాస్త్రీయంగా, సామాజికంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

వాతావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం, మార్చి--ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో వాతావరణంలో అస్థిరత ఏర్పడుతుంది. పశ్చిమ గాలుల ప్రభావం, స్థానిక ఉష్ణోగ్రత వ్యత్యాసాలు కలిసివచ్చినప్పుడు అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయి. అందువల్ల ఉగాది రోజున వర్షం కురవడం అసంభవం కాదు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో ఉగాది సమయానికి చిరుజల్లులు, ఉరుములతో కూడిన వర్షాలు నమోదయ్యాయి. అయితే ఇవి తరచుగా కనిపించకపోవడం వల్ల ప్రజలకు కొత్త అనుభవంలా అనిపిస్తుంది.

అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సింది. ఇటీవలి సంవత్సరాల్లో వాతావరణ మార్పులు వేగంగా జరుగుతున్నాయన్న వాస్తవం. ఒకప్పుడు స్పష్టంగా గుర్తించగలిగే ఋతు మార్పులు ఇప్పుడు అస్పష్టంగా మారుతున్నాయి. వేసవిలో వర్షాలు, వర్షాకాలంలో ఎండలు, చలికాలంలో అధిక ఉష్ణోగ్రతలు. ఇవన్నీ కాలమాన మార్పుల ప్రభావంగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఉగాది వర్షం ఒక ప్రత్యేక సంఘటన మాత్రమే కాదు; మారుతున్న ప్రకృతి స్వభావానికి ప్రతిబింబం కావచ్చని భావించాల్సి ఉంది.

వ్యవసాయ రంగానికి ఈ మార్పులు ద్వంద్వ ప్రభావాన్ని కలిగిస్తాయి. ఒకవైపు అకాల వర్షాలు పంటలకు తాత్కాలిక ఉపశమనం కలిగించవచ్చు. మరోవైపు పండుగ కాలంలో జరిగే కోతలు, ఎండబెట్టే ప్రక్రియలకు అంతరాయం కలిగించే ప్రమాదం ఉంది. రైతు సమాజం కోసం వాతావరణ అంచనాలు మరింత ఖచ్చితంగా ఉండాల్సిన అవసరం ఈ సందర్భం మళ్లీ గుర్తు చేస్తోంది.

సాంస్కృతిక కోణంలో చూస్తే, ఉగాది అంటే ప్రకృతి పునర్జన్మకు ప్రతీక. పచ్చడి లోని ఆరు రుచులు జీవితం యొక్క విభిన్న అనుభవాలను సూచిస్తాయి. ఈ నేపథ్యంలో వర్షం కూడా ఆ అనుభవాల్లో భాగమేనని భావించవచ్చు. ఆనందం, ఆశలు మాత్రమే కాదు, అనుకోని మార్పులు కూడా జీవన భాగమని ప్రకృతి గుర్తు చేస్తున్నట్లుంది.

అంతిమంగా చెప్పాలంటే, ఉగాది రోజున కురిసిన వర్షాన్ని కేవలం ఆశ్చర్యంగా చూడటం సరిపోదు. ఇది ఒక హెచ్చరికగా, ఒక అవగాహనగా భావించాలి. కాలమాన మార్పులను అర్థం చేసుకుని, ప్రకృతితో సమన్వయం సాధించే దిశగా మన ఆలోచనలను మలచుకోవాల్సిన సమయం వచ్చింది. పండుగల సారాన్ని కాపాడుకోవాలంటే, ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడటం మన బాధ్యతగా గుర్తించాలి.

ఉగాది వర్షం...

ఒక రోజు ఘటన మాత్రమే కాదు... భవిష్యత్తు దిశగా చూపిస్తున్న ప్రకృతి సందేశం.

## బాధ్యతగా ఉంటే సమాజం మరింత ముందుకు వెళుతుంది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ (బిఎన్ఎస్)మార్చి 19: అందరూ బాధ్యతగా ఉంటేనే సమాజం ముందుకు వెళుతుందనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పదిమందికి మంచి చేయాలనుకునే వారికి అన్ని విధాలుగా తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

కేర్ టూ యాక్షన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలం సేరిదగ్గుమిల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని.... సంస్థ అంతర్జాతీయ ప్రతినిధులతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా చేసిన కార్యక్రమాలను ఇటలీకి చెందిన సంస్థ అంతర్జాతీయ ప్రతినిధులు ఎమ్మెల్యే రాముకు వివరించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ..... మానవతా దృక్పథంతో కేర్ టూ యాక్షన్ సంస్థ ఇండియా శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలకు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో పేద వర్గాల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదన్నారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు గ్రామాల్లో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యులై





వాటిని పరిరక్షించుకోవాలన్నారు.పదిమందికి మేలు జరిగేలా మంచి పనులు చేసే వారికి అన్నివేళలా నా సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

కేర్ టూ యాక్షన్ సంస్థ అంతర్జాతీయ ప్రతినిధులు మాట్లాడుతూ... అందరికీ సమాన అవకాశాలు, ప్రోత్సాహకాలు ఉండాలని గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో తాము నిర్మించిన రెండో అంగన్వాడీ కేంద్రం నేడు ప్రారంభం కావడం సంతోషమని సంస్థ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తమ సేవా కార్యక్రమాల నిర్వహణకు గుడివాడ ఎమ్మెల్యే రాము అందిస్తున్న సహకారానికి సంస్థ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు

ఈ కార్యక్రమంలో కేర్ టు యాక్షన్ సంస్థ అంతర్జాతీయ సభ్యులు ఇటలీకి చెందిన టొమాసో , ఆంటోనియో, దారియో, గ్రెటా,క్యారా,గ్రామ సర్పంచ్ లక్ష్మి, ఎండిఓ ఇమ్రాన్, గుడివాడ జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,టిడిపి నాయకులు కొడాలి రామరాజు,పోలవరపు వెంకటరావు,జున్ను శివకుమార్,చేకూరు జగన్మోహన్రావు, ఈడే మోహన్,నరేంద్ర, పామర్తి సత్తిబాబు, మజ్జడా నాగరాజు, మళ్లీ పెద్ద సుబ్రమణ్యం,ఐసిడిఎస్ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాధా సమేత గోపాలకృష్ణ స్వామికి ప్రత్యేక పూజలు.



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్):-రాపూరు మండలం, రాపూరు పట్టణ పరిధిలోని మద్దెలమడుగులో వెలసి ఉన్న శ్రీ రాధా సమేత గోపాలకృష్ణ స్వామి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఉదయం ఐదు గంటల నుండే స్వామివారికి విశేష పంచామృత అభిషేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాపూరు మండలం నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేక, అర్చన కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి పండుగకు ఇక్కడ అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కోరుకున్న కోర్కెలు నెరవేరాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ పరాభవ నామ సంవత్సరంలో స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

## తెలుగు కళా వైభవాన్ని పునరుద్ధరిస్తున్న కూటమి ప్రభుత్వం

### విజయవాడలో జరిగిన ఉగాది వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



విజయవాడ,మార్చి 19(బిఎన్ఎస్): కూటమి ప్రభుత్వం తెలుగు కళా వైభవాన్ని పునరుద్ధరిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాలను ప్రారంభించగా, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సహచర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును "తెలుగుకు వెలుగు తెస్తున్న నేత"గా అభివర్ణించారు. కళలకు సరైన ప్రోత్సాహం లభించినప్పుడే, వాటికి బాసటగా రాష్ట్ర ప్రభుత్వం నిలబడ్డప్పుడే అవి విరాజిల్లుతాయన్నారు. 2019-2024 గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన తెలుగు కళా, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కవులు, కళాకారులు, రచయితలను గౌరవించడం ద్వారా సమాజంలో చైతన్యాన్ని నింపుతున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో నిలిపివేసిన కందుకూరి పురస్కారాలు, ఉగాది పురస్కారాలను సీఎం ఆదేశాల మేరకు తిరిగి నిర్వహిస్తున్నామని, తెలుగు రాష్ట్రం, జాతి కోసం సమున్నతంగా కృషి చేసిన మహానుభావుల ఆశయాలు ముందుకు తీసుకెళ్లి భావితరాలకు స్ఫూర్తినిస్తున్నామన్నారు. దశాబ్దాలుగా గుర్తింపుకు నోచుకోని కోనసీమ ప్రభల తీర్థాన్ని అధికారిక పండుగగా గుర్తించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని గుర్తుచేశారు. మహానుభావుల జయంతులు, వర్ధంతులు నిర్వహించాలని సూచించారు. కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నామని.. నిరుద్యోగుల కోసం 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, దివ్యాంగులకు దివ్యాంగ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. "పరాభవ" నామ సంవత్సరం అంటే అన్యాయం, అక్రమాలు, తప్పులు చేసే వారికి పరాభవమని, మంచి,న్యాయం చేసే కూటమి ప్రభుత్వానికి ఇది "ప్రాభవ" (విజయ) సంవత్సరమని మంత్రి దుర్గేష్ వ్యాఖ్యానించారు.


ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత రాష్ట్రంలో కళలు, సంస్కృతికి పెద్ద పీట వేసింది సీఎం చంద్రబాబునాయుడు అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పురస్కారాలు పొందిన ప్రతి ఒక్కరూ ఆంధ్రజాతికి మళ్లీ వెలుగులు వస్తున్నాయని అన్నట్లుగా చెప్పారు. ఇది ఒక ప్రత్యేకత ఉన్న ముఖ్యమంత్రి గొప్పదనం అని కొనియాడారు.మన చరిత్ర, సంస్కృతి, కళారీతులను పోషించుకోవాలని అప్పుడే ముందుకు వెళ్తామని నమ్మిన నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ క్రమంలోనే ఉగాది పర్వదినాన్ని అద్భుతంగా నిర్వహించుకుంటున్నామన్నారు.సమాజంలో వివిధ రంగాల్లో, వివిధ కళా రీతుల్లో అద్భుతంగా రాణిస్తూ లబ్ద ప్రతిష్టులుగా ఉన్న కవులు,కళాకారులు, రచయితలను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.కళాకారులు సున్నిత మనస్కులు అని, రాగద్వేషాలు ఉండవని, మణులు, మాణిక్యాలు ఏమీ కోరుకోరని కేవలం చప్పట్లకు ఆనంద పడతారన్నారు. ఈ క్రమంలో అందరూ రాష్ట్రము అభివృద్ధి చెందాలని, కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లేలా ఆశీర్వదించాలని కోరారు. మంచి మనసుతో, అమృత హస్తాలతో ఆశీర్వదిస్తే ఆనందదాయకంగా ఈ ఏడాది ముందుకు వెళ్తుందన్నారు.

## దుండిగల్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఎంపీ లాడ్స్ నిధులతో బోర్లు ప్రారంభం బిజెపి నాయకులు రాజ్ కుమార్




కుత్బుల్లాపూర్, 19 మార్చి (బిఎన్ఎస్): దుండిగల్ సర్కిల్‌లో పరిధిలోని దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ వాసులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను బీజేపీ పార్టీ నాయకులు మేడ్చల్--మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనిపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ ప్రజల సమస్యల పట్ల చలించి తన పార్లమెంట్ పరిధిలో ఎక్కడెక్కడ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్నాయో అక్కడి సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలో ఎంపీ నిధుల ద్వారా దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో రూ.36 లక్షల వ్యయంతో బోర్లు మంజూరు చేయించి, వాటి ని ప్రారంభం జరగడం పట్ల స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ వాసులు ఎంపీ ఈటల రాజేందర్ చిత్రపటానికి పాలు అభిషేకం నిర్వహించి తమ కృతజ్ఞతను తెలిపారు. తమ కోసం ఎల్లప్పుడూ ముందుండి నిలబడిన బీజేపీ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ కార్యదర్శి తలారి రాజ్‌కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బోర్లు వేయించడంలో ప్రత్యేక చొరవ చూపిన రాజ్‌కుమార్, కి ఎప్పటికీ తమ మద్దతు ఉంటుందని తెలిపారు.అలాగే ఎంపీ ఈటల రాజేందర్ కి జన్మదినం సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సువర్ణ, నాగ పుష్ప, శోభ, రహీం, భాగ్యలక్ష్మి, దుర్గా ప్రసాద్, శ్రీను, డబల్ బెడ్ రూమ్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వీడిన హత్య మిస్టరీ, మొగుడే కాలయముడు



జగిత్యాల (బిఎన్ఎస్) : యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో మిస్టరీ వీడింది. ప్రేమించి పెళ్లాడిన భర్త భార్యను అదనపు కట్నం కోసమే హత్య చేశాడని పోలీసులు నిర్ధారించారు. ఈ నెల 17న వైష్ణవిని భర్త హరిబాబు చంపి పరారయ్యాడు. వైష్ణవి గదిని తల్లిదండ్రులు తెరిచి చూడగా, కూతురు మంచం పక్కన రక్తపు మడుగులో పడి ఉండడాన్ని గమనించి ఆమెను కోరుట్లలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ప్రకటించారు. వైష్ణవి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులకు కోనారావుపేట ఎక్స్ రోడ్డు వద్ద నిందితుడిని పట్టుకొని అరెస్టు చేసినట్లు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పోలీస్టేషన్‌లో మెట్‌పల్లి డీఎస్పీ అడ్లూరి రాములు,సీఐ సురేష్ బాబు ,ఎస్సై చిరంజీవి, వెల్లడించారు.

## ఉగాది పర్వదినాన కొమ్మాల గుట్టలో పంచాంగ శ్రవణం

### శ్రీ పరాభవ నామ సంవత్సరం'కు ఆధ్యాత్మిక ఆరంభం



గీసుకొండ, 19 మార్చి (బిఎన్ఎస్): మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని 'శ్రీ పరాభవ నామ సంవత్సరం' ప్రారంభ సందర్భంగా ఘనంగా పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆచార్యులు శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డిల సమక్షంలో ఈ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరిగింది. తెలుగు సంస్కృతిలో ఉగాది పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ రోజున నిర్వహించే పంచాంగ శ్రవణం ద్వారా కొత్త సంవత్సరానికి సంబంధించిన గ్రహస్థితులు, శుభాశుభ ఫలితాలు, వర్షపాతం, వ్యవసాయ, ఆర్థిక పరిస్థితులపై భక్తులకు అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు 'శ్రీ పరాభవ నామ సంవత్సరం' ఫలితాలను వివరంగా వివరిస్తూ, వ్యక్తిగత జీవన విధానంలో పాటించాల్సిన ఆచరణలు, జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పంచాంగ శ్రవణాన్ని భక్తులు శ్రద్ధగా ఆలకిస్తూ నూతన సంవత్సరాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ఆరంభించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ, పంచాంగ శ్రవణం కేవలం శుభఫలితాల వినికిడి మాత్రమే కాకుండా, జీవన విధానాన్ని సరిచేసుకునే మార్గదర్శకంగా భావించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సంప్రదాయాల పరిరక్షణకు తోడ్పడటంతో పాటు యువతకు అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు. మొత్తంగా, కొమ్మాల గుట్టలో నిర్వహించిన ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ 'శ్రీ పరాభవ నామ సంవత్సరం'కు శుభారంభాన్ని సూచించింది.

# “ ఏరువాక” కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి



విజయనగరం (బిఎన్ఎస్): విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వారి స్వగ్రామం వి. ఎన్. పురం గ్రామంలో కుటుంబ సభ్యులు, నాయకులు, రైతులతో కలిసి మన తెలుగు ప్రజల పండుగ అయిన ఉగాది సందర్భంగా, కొత్త సంవత్సరమైన శ్రీ పరాభవ నామ సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మన సంస్కృతి, సాంప్రదాయాల్లో భాగంగా పశువులను పూజించి నాగలితో భూమిని దున్ని “ఏరువాక” కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉగాది అంటే కొత్త ఆరంభం, కొత్త ఆశలు, కొత్త సంకల్పాల ప్రారంభమని,ఈ సందర్భంలో మనం గత సంవత్సరంలో ఎదుర్కొన్న సవాళ్లను గుర్తుచేసుకుంటూ, ఈ కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డబుల్ ఇంజన్ సర్కార్ తో అన్నదాతల అభ్యున్నతికై వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ సాంకేతికతను జోడిస్తూ రైతులకు ఇస్తున్న ప్రోత్సకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ముఖ్యంగా రైతులందరూ సేంద్రియ వ్యవసాయం చేయాలని దానికి అనుగుణంగా నా వ్యవసాయ క్షేత్రంలో ఈ ఉగాది దినాన్ని పురస్కరించుకొని సేంద్రియ వ్యవసాయాన్ని చేస్తూ అందరికీ అవగాహన కల్పిస్తూ వ్యవసాయ రంగానికి ప్రాముఖ్యత పెరిగే విధంగా కృషి చేస్తానని తెలుపుతూ.మన దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందడానికి రైతులు, కార్మికులు, యువత అందరూ కలిసి పనిచేయాలని, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో మెరుగులు చేర్చడానికి చీణా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేస్తూ, నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను, అలాగే కొత్త పథకాలు అమలు చేస్తూ, ప్రతి కుటుంబానికి సంతోషం తీసుకురావడంతో పాటు స్వర్ణాంధ్ర-2047 తీసుకురావడం మా లక్ష్యం అని తెలిపారు శ్రీ పరాభవ నామ ఉగాది సంవత్సరంలో సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందాలని కోరుకుంటు, ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని ఆశిస్తూ మరొక్కసారి శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు.

# మోడల్ స్కూల్ లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్స్ ఓపెన్



ఉమ్మడి నెల్లూరుజిల్లా వెంకటగిరి(బిఎన్ఎస్):- వెంకటగిరి మండల కేంద్రమయిన వెంకటగిరి ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకొనుటకు ఈ నెల 18 నుండి ఆన్ లైన్ ద్వారా దరకాస్తులు ఆహ్వానిస్తున్నాము. ఆ.ప్ర. పాఠశాల విద్య కమీషనర్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల మోడల్ స్కూళ్లతో పాటు వెంకటగిరిలోని మోడల్స్ స్కూల్ నందు కూడా ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నాయి అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ తులసి ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో బోధనా మాధ్యమం ఆంగ్లంలో ఉంటుంది. ఈ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎలాంటి ఫీజులు వసూలుచేయబడవు అని వెంకటగిరి మండల పరిసర ప్రాంతాలలో 2025-26 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే దరకాస్తు చేసుకోవాలి. ఈ పాఠశాలలో యం.పీ సి., బై పిసి, ఎం ఇ సి., సి.ఇ.సి కోర్సులు కలవు. ప్రతి గ్రూపుకు 40 సీట్లు కేటాయించడమైనది.

విద్యార్థులు తమ దరఖాస్తులను 2026 ఏప్రిల్ 30వ తేదీ లోగా ఏదేని ఆన్లైన్ కేంద్రంలో ఌఌఌ. ఖజూఎం.ఖజూఌటంం.ఱఅ వెబ్సైట్లో ప్రవేశ రుసుముతో దరకాస్తు చేసుకోవాలి అని దరకాస్తు చేసుకోవడానికి ఓసి, బిసి మరియు ఇడబ్ల్యూఎస్ లకు చెందిన వారు 200 రూపాయలు, ఎస్ సి, ఎస్ టి కులమునకు చెందిన వారు 150 రూపాయలు ఆన్ లైన్లో / నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్,డిబిట్ కార్డుల లను ఉపయోగించి గేట్ వే ద్వారా ప్రవేశ రుసుము చెల్లించాలి. దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులు ఆన్లైన్ కాపీతో పాటు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్, కుల ధ్రువీకరణ పత్రం, పాస్ ఫొటోతో స్థానిక మోడల్ స్కూల్లో అందజేయాలి అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్ ప్రకారం ఆదర్శ పాఠశాలకు కేటాయించిన ప్రతి గ్రూపుకు 40 సీట్లు చొప్పున విద్యార్థినీ విద్యార్థులు ఇవ్వబడును. విద్యార్థుల ఎంపిక జాబితాను మోడల్ స్కూల్ లో 05-05-2026 తేదీ నోటిఫికేషన్ బోర్డులో ప్రకటించబడును.

వెంకటగిరి మోడల్ స్కూలుకు సంబంధించిన వెబ్ సైటు ఌఌ.ఖజూఎంజవఅఝ్ఛుస్త్రఱతీఱ.ఙశీఎ ను కూడా తిలకించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు అని ఇతర వివరాలకు తమ పాఠశాలలో సంప్రదించవచ్చు అని తెలిపారు.అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో విద్యనభ్యసించుటకు పలు సదుపాయాలున్నాయి. ఇక్కడ ఎలాంటి ఫీజులు వసూలుచేయబడవు. ప్రవేటు పాఠశాలకు మించి, మిగతా పాఠశాలకు దీటుగా ప్రతిభావంతులైన, పి. హెచ్.డి., ఎం.ఫీల్., నెట్ ఴ స్లేట్లలో ఉన్నత విద్యార్హత కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులచే పిల్లలకు గుణాత్మకమైన విద్యను అందిస్తాం. మోడల్ స్కూల్ లో ఆంగ్ల బోధనతో పాటు అనేక పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, స్కాలర్ షిప్పుకు అవకాశం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫామ్ దుస్తులు, డిజిటల్ క్లాసులు, స్పెషల్ క్లాసులు, అత్యాధునిక సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ క్లాసులు, లైబ్రరీ, ప్లే గ్రౌండ్, మధ్యాహ్న భోజనం పథకం, ఆరో ప్లాంట్ వాటర్ వంటి ప్రత్యేక సౌకర్యములుంటాయని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియజేస్తున్నాం. ఇక్కడ ప్రత్యేక బోధన సిబ్బందితో వృత్తి విద్య కోర్సులు కూడా నిర్వహిస్తున్నాం.

ఇక్కడ ప్రశాంత వాతావరణంలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఆధునిక వసతులతో నూరు శాతం ఉత్తమ ఫలితాలను సాధించేలా విలువలతో కూడిన ఉన్నత విద్యను 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా అందించడమే ఆదర్శ పాఠశాల ప్రధాన లక్ష్యం. పలు ప్రతిభా అవార్డులతో ఉత్తమ ఫలితాలను సాధించిన ఘనత వెంకటగిరి ఆదర్శ పాఠశాలకు ఉంది. వెంకటగిరి పరిసర గ్రామీణ ప్రాంతవాసులు ఇక్కడి ఆదర్శ పాఠశాల విద్యా సదుపాయాలను వినియోగించుకోవాలని కోరుతున్నాం అని తెలిపారు.

# ఉగాది మతసామరస్యానికి ప్రతీక

## మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం,మార్చి 19(బిఎన్ఎస్): భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, పరమత సహనం పాటిస్తూ వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర అన్నారు.

శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా, కృష్ణా జిల్లా కలెక్టర్ తో కలిసి పంచాంగ శ్రవణం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రకృతికి పంచాంగానికి విడదీయలేని సంబంధం ఉందని, రైతాంగం పంచాంగం అనుసరించే పంటలు వేసే వారిని,వర్షాలు, కరువు, అనావృష్టి పరిస్థితులను ఋషి పుంగవులు తయారుచేసిన పంచాంగం ద్వారా తెలుసుకునే వారమన్నారు.

సర్వ మతాలను గౌరవించడం సనాతన ధర్మం, భారతీయ సంప్రదాయం అన్నారు.

కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ఏమి నేర్చుకున్నాము అందులో మంచిని తీసుకుని భవిష్యత్తులో కూడా మంచిగా మనందరం ఎదుగుతూ మన చుట్టూ సమాజంలో ప్రతి ఒక్కరినీ కూడా ఎదిగే దానికి తోడ్పాటు అందించాలన్నారు. అంతేకాకుండా ఉగాది పచ్చడిలో తీపి చేదు కలయికని అదే విధంగా జీవితంలో కూడా ఆ రెండు ఉంటాయన్నారు,ఆ రెండింటిని మనం సమానంగా అంగీకరించాలని మంచి జరిగితే అహంకారం అహంకారానికి లోను కాకుండా విపత్తులు వస్తే కుంగిపోకుండా ముందుకు సాగాలన్నారు

అన్ని చెడు కార్యాలు కార్యాలు కార్యాలు పరాభవం చెందాలని మంచి అంత విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.


ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు ప్రతి సంవత్సరం మనం ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణం లో రాష్ట్రము దేశం

భవిష్యత్తు ఎలా ఉంటుందో వివరిస్తారన్నారు దానికి అనుగుణంగా పాలకులు నడుచుకుంటారన్నారు రాష్ట్రంలో ఇప్పుడే బాగా అభివృద్ధి చెందుతూ ఉందన్నారు

ముఖ్యంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెంది అందరికీ ఉద్యోగ అవకాశాలు రావాలన్నారు రాజధాని అమరావతి పోలవరం ప్రాజెక్టు త్వరగా నిర్మాణం పూర్తి కావాలన్నారు తద్వారా ప్రజలకు రైతులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ పంచాంగం విశేషాలు చదివి వినిపించారు.

దేవాదాయ శాఖలో విశిష్టంగా సేవలు అందించిన 10 మంది వేద పండితులు, అర్చక స్వాములకు 10,116 రూపాయలు నగదు పురస్కారంతో పాటు, శాలువా, పండ్లు నూతన వస్త్రాలతో మంత్రి, జిల్లా కలెక్టర్, ప్రముఖులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీపట్నం ఆర్డిఓ సాంబశివరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఫణి కుమార్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంస్థ డైరెక్టర్ హసీం బేగ్, పాల్గొన్నారు.

# వికారాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా ఉగాది సంబరాలు



వికారాబాద్, 19 మార్చి (బిఎన్ఎస్): జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం అందరికీ శుభాలను తీసుకురావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా ఉగాది వేడుకలను జరుపుకున్నారు.

## సారధి నగర్ శ్రీ సాయి జ్ఞాన మందిరశీ 26వ వార్షికోత్సవ సందర్భంగా, అల్లే సాయికిరణ్ రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



ఖమ్మం, 19 మార్చి (బిఎన్ఎస్): ఖమ్మం స్థానిక సారధి నగర్ లోని శ్రీ సాయి జ్ఞాన మందిరశీ 26వ వార్షికోత్సవ సందర్భంగా, అన్నదాన కార్యక్రమం అల్లే సాయికిరణ్ రూపాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగరపాలక మేయర్ పూనకొల్లు నీరజ, ఖమ్మం కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగశీర్ల దీపక్ చౌదరి, నాళ్ల సతీష్, ప్రసన్న కృష్ణ, బాణాల లక్ష్మణ్, భోజడ్ల సత్యనారాయణ ఈ వార్షికోత్సవ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఉగాది పర్వదినం రోజు ఈ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్న ఉందని, రాబోయే రోజుల్లో కూడా ఇదేవిధంగా జరుపుకోవాలని అన్నారు. ఈ ఆలయ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సాయిబాబా ఆలయము సారధి నగర్ లో ఉన్న ప్రజలందరూ, కృషితో అభివృద్ధి చెందాలని ఆ సాయినాధుని వేడుకుంటున్నాన,ని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేచిని రామకృష్ణ, మల్సూర్, సారంగపాణి, సాయి చందు, వంశీ, నాగరాజు, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు.

# జాతరలో అక్రమ పార్కింగ్ వసూళ్లు 11 మందిపై కేసు నమోదు



గీసుగొండ, 19 మార్చి (బిఎన్ఎస్): కొమ్మాల గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా సైకిల్ స్టాండ్ (పార్కింగ్) పేరిట అక్రమ వసూళ్లు జరిపిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రేమల్లి శంకర్ రావు ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే... జాతర సందర్భంగా సైకిల్ స్టాండ్ నిర్వహణకు టెండర్ దేవులపల్లి అశోక్‌కు కేటాయించబడింది. అయితే ఈ టెండర్ గడువు ఫిబ్రవరి 28, 2026 నుంచి మార్చి 17, 2026 వరకు మాత్రమే ఉండగా, గడువు ముగిసిన అనంతరం మార్చి 18న కూడా కొందరు వ్యక్తులు భక్తుల వాహనాలను అడ్డగించి పార్కింగ్ పేరిట బలవంతంగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనలో దేవులపల్లి అశోక్‌తో పాటు పసునూరి అఖిల్, కుర్రి రమేష్, తగరపు అశోక్, ఎడ్ల రాజు, సాంబారి శరత్, కొండం కుమారి, బాగాది నితిన్, మూడు రమేష్, మట్ట రమేష్, దునికి ప్రవీణ్‌లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన సి.ఐ డి. విశ్వేశ్వర్ మాట్లాడుతూ, విచారణ పూర్తయ్యిన అనంతరం నిందితులను అరెస్ట్ చేస్తామని తెలిపారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కేటీఆర్ ను కలిసిన ఆవుల రవీందర్ రెడ్డి



బాలానగర్, 19 మార్చి (బిఎన్ఎస్): ఉగాది పండుగ పర్వదినం శుభ సందర్భంగా బాలనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలియజేశారు.

# సినిమా న్యూస్





## స్పైడర్‌మ్యాన్ కొత్త అవతారం.. ‘బ్రాండ్ న్యూ డే’ ట్రైలర్ హిట్

మార్వెల్ అభిమానులు ఎదురుచూస్తున్న ‘స్పైడర్మన్ : బ్రాండ్ న్యూ డే ’ తెలుగు ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. టామ్ హాలండ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో, ‘స్పైడర్మన్ : నో వే హోమ్ ’ తర్వాత పీటర్ పార్కర్ ఎదుర్కొనే కొత్త సవాళ్లను చూపించనున్నారు.

న్యూయార్క్‌లో ఒంటరిగా కొత్త జీవితం మొదలుపెట్టిన స్పైడర్‌మ్యాన్ ప్రయాణం, అతని శక్తుల్లో వస్తున్న మార్పులు ట్రైలర్‌లో హైలైట్ అయ్యాయి. అలాగే మార్క్ రాఫ్ఫాలో (హల్క్), జాన్ బెర్న్తాల్ (పనిషర్) పాత్రలు ఆసక్తిని పెంచుతున్నాయి.ఈ చిత్రం జూలై 31, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



## పిడికిలి బిగించిన శివరాజ్‌కుమార్





ప్రజానాయకుడు గుమ్మడి నర్సయ్య జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ “గుమ్మడి నర్సయ్య” పై ఆసక్తి పెరుగుతోంది. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.

ఉగాది సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌లో శివరాజ్‌కుమార్ ఎర్ర జెండాల మధ్య పిడికిలి బిగించి కనిపిస్తూ ఆకట్టుకున్నారు. ఫస్ట్ లుక్‌లో సాదాసీదా దుస్తుల్లో సైకిల్‌తో వెళ్తున్న ఆయన రూపం, నర్సయ్య గారి సాధారణ జీవనశైలిని ప్రతిబింబిస్తుంది.ఈ చిత్రానికి పరమేష్ హివ్రాలె దర్శకత్వం వహిస్తుండగా, ఎన్ సురేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంగీతాన్ని సురేష్ బొబ్బిలి అందిస్తున్నారు.ప్రజా ఉద్యమాల నేపథ్యంలో రూపొందుతున్న ఈ బయోపిక్‌పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

## నిశ్శబ్దం బద్దలయ్యేది ఆ రోజే!

‘కథనార్ – ది వైల్డ్ సోర్సెరర్’ చిత్రంతో మలయాళ చిత్రసీమలోకి తొలి అడుగు వేసేందుకు సిద్ధమవుతోంది నటి అనుష్క. ఆమె.. జయసూర్య ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ బహుభాషా చిత్రాన్ని రోజిన్ థామస్ తెరకెక్కించారు. గోకులం గోపాలన్ నిర్మించారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈనెల 31న ఈ సినిమా ప్రచార చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అనుష్క సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించింది. “నిశ్శబ్దం బద్దలు కానుంది. గతంలో కంటే బిగ్గరగా!” అంటూ ఆ పోస్ట్‌కు ఓ వ్యాఖ్యను జోడించింది. 9వ శతాబ్దానికి చెందిన క్రైస్తవ మత పెద్ద కడమట్టతు కథనార్ జీవితాధారంగా ఈ చిత్రం ముస్తాబైంది. ఈ పీరియాడిక్ హారర్ ఫాంటసీ థ్రిల్లర్‌లో అనుష్క.. నీల అనే ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో అందర్నీ భయపెట్టనుంది. దీంట్లో మోహన్‌లాల్, ప్రభుదేవా ప్రత్యేక పాత్రల్లో తళుక్కున మెరవనున్నారు. ఇది రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరున రానున్న తొలి గ్లింప్స్‌తోనే విడుదల తేదీపైనా స్పష్టత ఇచ్చే అవకాశముంది.

## రిషబ్ శెట్టి హోంబలే మధ్య గ్యాప్..?



కన్నడ స్టార్ రిషబ్ శెట్టి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో హోంబలే ఫిలిమ్స్ మరియు ‘కాంతారా’ పేజీని అన్‌ఫాలో చేయడం చర్చనీయాంశంగా మారింది.

ఈ చర్య వెనుక ఏదైనా విభేదాలున్నాయా? అనే సందేహాలు అభిమానుల్లో కలుగుతున్నాయి. అయితే ఇంతవరకు ఇరువైపులా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. కొందరు ఇది సాధారణ సోషల్ మీడియా క్లీనప్ అంటుండగా, మరికొందరు మాత్రం ఇది సీరియస్ ఇష్యూ కావచ్చని భావిస్తున్నారు.ఇదే సమయంలో ‘కాంతార’ తదుపరి భాగాలపై దీని ప్రభావం ఉంటుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## మోహన్ బాబు బర్త్‌డేకు ‘ది ప్యారడైజ్’ స్పెషల్ సర్ప్రైజ్




టాలీవుడ్ లెజెండరీ నటుడు మోహన్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న ‘ది ప్యారడైజ్’ నుంచి స్పెషల్ అప్‌డేట్ వచ్చింది. నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పాన్-ఇండియా మూవీలో మోహన్ బాబు ‘శికంజా మాలిక్’ అనే పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. చిత్రయూనిట్ విడుదల చేసిన వీడియోలో, ఈ సినిమా ద్వారా మోహన్ బాబు అసలైన స్థాయి చూపిస్తామని తెలిపారు. అనిరుద్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఆగస్టు 21, 2026న ఈ సినిమా పలు భాషల్లో విడుదల కానుంది.

## హాయ్ పచ్చడి చేశా.. భర్తతో సమంత వీడియో వైరల్

సమంత ప్రస్తుతానికి కొత్త మ్యారేజ్ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. ఇటీవల రాజ్ నిడిమోరును రెండో వివాహం చేసుకున్న ఆమె, ‘మా ఇంటి బంగారం’ అనే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. నందినీ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ సినిమాని స్వయంగా సమంత తన సొంత ‘ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్’ బ్యానర్ మీద నిర్మిస్తోంది. అయితే, ఈ సినిమా మే 15వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రమంలోనే తాజాగా సుమ, సమంత, నందినీ రెడ్డి కలిసి ‘ఉగాది పచ్చడి చేయడం ఎలా’ అనే ఒక వీడియో చేసి రిలీజ్ చేశారు. ఇక ఈ వీడియోలో సమంత తాను ఉగాది పచ్చడి చేసినట్లు తన భర్తకు వీడియో కాల్ చేసింది. అప్పుడు ఆమె ‘బాబు’ అంటూ రాజ్‌ను సంబోధించడం హాట్ టాపిక్ అయింది. అంతేకాక, ఈ క్రమంలోనే రాజ్.. సమంతను ‘అసలు మీకు పచ్చడి చేయడం రాదు కదా’ అని అనడం, దానికి ఆమె సిగ్గుపడటం కనిపిస్తోంది. ఈ సినిమాకి రాజ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సమంత వివాహం అధికారికం చేయకముందే ఈ ప్రాజెక్టు మొదలైంది, కానీ మధ్యలో వీరి వివాహం జరిగింది. దీంతో షూటింగ్‌కు కాస్త బ్రేకులు పడ్డాయి. ఎట్టకేలకు షూటింగ్ కొంచెం మాత్రమే పెండింగ్ ఉందని, దాన్ని పూర్తి చేసి మే 15వ తేదీన సినిమా రిలీజ్ చేస్తామని సమంత చెబుతోంది.



## పండగ వేళ.. చిరంజీవి కీలక నిర్ణయం.. మరో సేవా కార్యక్రమం

ఉగాది పండగ వేళ చిరంజీవి కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్.. ఇలా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలతో మంచి మనసు చాటిన ఆయన సరికొత్త సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. భవిష్యత్తులో పేద పిల్లలకు ఉచిత విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు. పండగని పురస్కరించుకుని పాల్గొన్న ఓ కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు. “కుటుంబంలోని ఒక వ్యక్తి విద్యావంతుడైతే.. ఆ ఫ్యామిలీ అంతా బాగుపడుతుంది. ఆ దిశగానే ఆలోచిస్తున్నా. చిరంజీవి స్ఫూర్తితోనే ‘అగరం ఫౌండేషన్’ స్థాపించి, పేద పిల్లలకు ఉచితంగా ఉన్నత విద్య అందిస్తున్నానని నటుడు సూర్య చెబుతుంటాడు. విద్యాదానం నన్నెంతగానో మోటివేట్ చేసింది. ఒకప్పుడు నేను నీకు ఇన్‌స్పిరేషన్.. ఇప్పుడు నువ్వు నాకు స్ఫూర్తి అని సూర్యతో అన్నాను. తెలుగు రాష్ట్రాల పిల్లలకే కాదు అవసరం ఉన్న అందరికీ ఉచితంగా విద్యను అందించాలనుకుంటున్నా” అని అన్నారు.

